St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



Good for Health

Best for Readers

THE POWER OF PEN RK



సంపుటి : 2 సంచిక : 276 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 276 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 21 September 2025 PAGES : 8 PRICE : 3/-


## అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్: వీసా ఫీజుపై అమితాబ్ కాంత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 20)

హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి -మిగతా 2లో

## జగన్ చెత్త పన్నుతో వేధిస్తే.. చంద్రబాబు దాని నుంచి సంపద సృష్టిస్తున్నారు: డీబీవీ స్వామి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 20)



పల్లె సీమల్లో పచ్చదనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ చెత్త పన్ను వేసి ప్రజలను వేధిస్తే.. సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం, ప్రతి కుటుంబ సాధికారత ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

శింగనమల అభివృద్ధిపై పవన్‌కు ఎమ్మెల్యే శ్రావణి వినతి

నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు నిధులు కోరిన ఎమ్మెల్యే

గండికోట తాగునీటి ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని వినతి

గత ప్రభుత్వంలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆరోపణ

నిధుల మంజూరుకు కృషి చేస్తానని పవన్ హామీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 20)

శింగనమల నియోజకవర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్టు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వెల్లడించారు. అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మతులతో పాటు, కీలకమైన తాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు."శింగనమల నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి నియోజవర్గ రోడ్ల అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ పరిధిలోని చాలా రోడ్లు అభివృద్ధికి నోచుకోక, నిర్లక్ష్యానికి గురయ్యాయి. గత ప్రభుత్వం కనీసం రోడ్ల మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి. వర్షాలకు నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో -మిగతా 2లో

# మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

## కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు




- ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ
- 2026 జూన్ కు ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం
- చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం
- కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు
- రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- వరికపూడిశెల పూర్తి చేసి పల్నాడు పల్లెలకు తాగు, సాగు నీరిస్తాం
- కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది

( షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 20)

రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. -మిగతా 2లో

## పశు సంవర్థక శాఖలో ఖాళీల భర్తీకి ప్రయత్నిస్తున్నాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 20)

'పశుసంవర్ధక శాఖలో 293 పశు సంవర్ధక సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నా.. ఆయా స్థానాల్లో పూర్తి అదనపు బాధ్యతలు వేరే వారికి అప్పగించామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పశు సంవర్ధక సహాయకులు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో పని చేస్తున్నారని, పాడి రైతులకు ఇబ్బంది లేదని తెలిపారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కేకే రంగారావు శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల్లో ఈ విషయాన్ని లేవనెత్తారు. దానికి మంత్రి సమాధానమిస్తూ.. '258 సర్జన్ పోస్టుల భర్తీ ప్రతిపాదన ఆర్థిక శాఖకు పంపాం. రూ.24.84 కోట్లు ఖర్చయ్యే ఆస్కారం ఉన్నందున వెంటనే భర్తీ చేయలేమని ఆర్థిక శాఖ దాన్ని వెనక్కి పంపింది. మళ్లీ పరిశీలించాలని ఆర్థిక శాఖకు పంపాం. 432 పశు వైద్య సహాయకుల పోస్టుల భర్తీకి సంబంధించి తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామని ఆర్థిక శాఖ పేర్కొంది' అని వెల్లడించారు.

## భారతీయులకు పిడుగులాంటి వార్త.. హెచ్-1బీ వీసాదరఖాస్తు రుసుం లక్ష డాలర్లు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 20)

అమెరికా లో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు పిడుగులాంటి వార్త. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసా పై కీలక నిర్ణయం తీసుకున్నారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఇక మీదట అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు తెలిపారు. "మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండి" అని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు -మిగతా 2లో

## జగన్ చెప్పిన 17 మెడికల్ కాలేజీలు పచ్చి అబద్ధం: మంత్రి సంధ్యారాణి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 20)



వైకాపా హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు జగన్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఆయన హయాంలో రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని చెప్పారు. రూ.1,451 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులే అని.. రాష్ట్రం వాటా సున్నా అని పేర్కొన్నారు. పులివెందుల సహా పలు కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతుల రద్దుకు జగన్ వైఫల్యమే కారణమన్నారు."తెదేపా పాలనలో మొత్తం 28 మెడికల్ కళాశాలలు స్థాపించాం. మా పార్టీ హయంలోనే నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, జినోమ్ వ్యాలీ, మెడ్‌టెక్ సిటీ వంటి సూపర్ స్పెషాలిటీ సంస్థలు ఏర్పాటు చేశాం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు సంకల్పం. పీపీపీ మోడల్‌లో అధునాతన వైద్య సదుపాయాలు కల్పిస్తాం" అని సంధ్యారాణి అన్నారు.

## విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు : హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 20)

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీవ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' -మిగతా 2లో

# మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

## కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు





అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

**కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్ర్యం**

రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి.విద్రోహ శక్తులుగా మారకూడదు". అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**చెత్తనే కాదు.చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా**

"స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్వచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం. 33 వేలకు పైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలో లేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావు లాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొస్తారు. కత్తి మెడపై పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చంద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హతమార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నాను". అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది**

పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారు. మేం

**మొదటి పేజీ తరువాయి**

మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి అయ్యేది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతం అయ్యాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళను సంతరించుకున్నాయి. శ్రీకాకుళంలో ఉన్న వంశధారను, గోదావరి, కృష్ణా, రాయలసీమలో పెన్నా నదిని అనుసంధానిస్తాం. ఇప్పటికే గోదావరి కృష్ణా నదిని అనుసంధానించాం. త్వరలోనే గోదావరి వంశధారను అనుసంధానం చేసి పెన్నాను కూడా కలుపుతాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటాను." అని సీఎం అన్నారు.

**ప్రభుత్వం తరపున కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు**

మాచర్లను మోడల్ మున్సిపాలిటీగా తయారుచేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు.

**స్వచ్ఛాంధ్ర- పచ్చదనం పెంపులో అంతా భాగస్వాములు కావాలి**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 2 కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశాం. ఈ లక్ష్య సాధనలో సమర్థవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు. సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలు ఇచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్త నుంచి కరెంటు, కాంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్ కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫై మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**పేదలకు లబ్ది కలిగేలా నిర్ణయాలు**

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందిస్తున్నామని తొలివిడతగా రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3173 కోట్లు జమ చేశామన్నారు. అత్యంత పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఏడాదిన్నరలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని..9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందించబోతున్నామని తెలిపారు. ప్రజలందరికీ లబ్ది కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు వచ్చాయని సీఎం అన్నారు. 99 రకాల వస్తువులు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయని తద్వారా ధరలు తగ్గుతాయని ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల ధరలు దిగివస్తాయని వెల్లడించారు. అనంతరం పీ 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు.

# అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్: వీసా ఫీజుపై అమితాబ్ కాంత్

ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్‌కు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది" అని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**ట్రంప్ చర్యను ఖండిస్తోన్న యూఎస్ ప్రముఖులు..**

ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటుచేయడంలో సహాయపడిన అధిక నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోంది.. యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుంది..అజయ్ భుటోరియా, జోబైడెన్ మాజీ సలహాదారు.ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ (%ఏఐజు%) విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గు చూపకపోవచ్చని తెలుస్తోంది.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

పంచాయతీరాజ్ శాఖ తరపున రోడ్ల మరమ్మతుకు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయాలని పవన్ కల్యాణ్ గారిని కోరడం జరిగింది.అలాగే, గండికోట రిజర్వాయర్ నీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాజెక్టు సమగ్ర నివేదికను ఆర్.డబ్ల్యూ.యస్, మిగతా శాఖల అధికారులు ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు కొరకు సమర్పించాను. నియోజకవర్గ పరిధిలోని తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలపడం జరిగింది. ముఖ్యంగా పుట్లూరు మరియు యల్లనూరు మండలాల్లో నీటి సమస్య పరిష్కారానికి గండికోట నీటి ప్రాజెక్టు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి ప్రాజెక్టులకు పంచాయతీ రాజ్ శాఖ తరపున అనుమతులు ఇవ్వాలని కోరగా.. విషయాలన్నీ విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ గారు సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది" అని శ్రావణి శ్రీ వివరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

# భారతీయులకు పిడుగులాంటి వార్త.. హెచ్-1బీ వీసాదరఖాస్తు రుసుం లక్ష డాలర్లు

స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. యూఎస్‌లోని టెక్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బీ వీసా దారుల్లో ఇండియా 71 శాతం వాటా కలిగి ఉండగా, చైనా 11.7 శాతం వాటా కలిగి ఉంది. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం కంపెనీలకు పెను భారంగా మారనుంది. అమెరికా ఏటా 85వేల వీసాలను లాటరీ విధానం ద్వారా జారీ చేస్తోంది. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు.

# విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు : హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు

అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు సమస్యలపై సలహాలు ఇవ్వాలని కోరిన కలెక్టర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ పి రాజాబాబును పలువురు సీనియర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్లో శనివారం కలిసిన జర్నలిస్టులు కలెక్టర్ను ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జిల్లాకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ కాల్వ పనులు పూర్తి చేయాలని కోరారు. పరిశ్రమల స్థాపనతో పాటు పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సూచించారు. పాకల బీచ్, కొత్తపట్నం బీచ్, మాలకొండ దేవాలయం, భైరవకోన ఆలయం వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ సి.రాజాబాబు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్ట్ను సందర్శించానని, అవసరమైన ఆర్ఆర్ ప్యాకేజ్, పెండింగ్ నిర్మాణ పనులపై ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తానని, ప్రధాన జలశయాల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడతామన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు అందుబాటులో ఉంటానని, సమస్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో సూర్య దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, ప్రజాశక్తి బ్యూరో ఇన్చార్జి ఎస్ వి బ్రహ్మం, టివి5 స్టాఫ్ రిపోర్టర్ జనార్ధన్, టివి9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, 10టివి స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ఐ న్యూస్ స్టాఫర్ సుధాకర్, పి9 టివి ఎండి పి కిరణ్, సీనియర్ జర్నలిస్టులు రవికిరణ్, ఎల్ రాజు, వి కోటయ్య, దాసరి సునీల్, రాజశేఖర్, మీడియా కెమెరామేన్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, ఆంధ్రప్రభ ఫొటో గ్రాఫర్ ఏ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అప్సా ఆధ్వర్యంలో హలో మిత్రమా.... ఎలా ఉన్నారు కార్యక్రమం...!





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

గత ఏడాదిన్నర కాలంగా రాష్ట్ర స్థాయిలో అనేక సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిపి మన స్టేట్ కమిటీ అనేక విజయాలు సాధించి ఉన్నారు. కానీ ఇంకా క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు ఉన్నట్లుగా వారి దృష్టికి వచ్చినందున హలో మిత్రుమా ఎలా ఉన్నారు..అనే కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో స్కూల్ యాజమాన్యాలను నేరుగా కలిసి వారికి ఉన్న సమస్యలను తెలుసుకొనే వినూత్న కార్యక్రమం హలో మిత్రుమా.... ఎలా ఉన్నారు అనే కార్యక్రమాన్ని శనివారం ఉదయం 8 గంటలకు ఒంగోలులో ప్రారంభించారు. పట్టణంలోని సుమారు 25 మంది స్కూల్స్ అధినేతలని వారి స్కూళ్ళకు వెళ్లి కలసి వారి సమస్యలు సేకరించి వాటి పరిష్కారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అప్సా రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్య రాజు, స్టేట్ కౌన్సిల్ కో ఛైర్మన్ మాంటిస్సోరి ప్రకాష్ బాబు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు సుందరం, ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ గేరా అజయ్, సెక్రటరీ కె శివకోటిరెడ్డి, ఒంగోలు యూనిట్ ప్రెసిడెంట్ ఈవీఎస్ లక్ష్మి , ఐపీపీ జాలిరెడ్డి, సిబి మైకెల్, ఆంధ్ర శ్రీను, కందులూరి ఏసుపాదం, శ్రీరాములరెడ్డి, ఇతర స్కూల్ కరెస్పాండెంట్లు పాల్గొన్నారు. అనంతరం ప్రజల మనిషి, ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ని రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రశంసా పంత్రం అందుకున్న ఒంగోలు నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వారు చేపట్టిన ఈ- వేస్ట్ కలెక్షన్, రీసైక్లయింగ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో గల 123 మునిసిపాలిటీల్లో అందరికన్నా ఒంగోలు నగరపాలక సంస్థ సుమారు 6.4 టన్నుల ఈ వేస్ట్ కలెక్ట్ చేసి, వాటిని రీసైక్లింగ్‌కి తరలించి మొదటి స్థానంలో నిలిచినందుకు శనివారం మాచర్లలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికను ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ, పురపాలక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, పల్నాడు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి

### ఎమ్మెల్యే సాంబశివరావు

### ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### నిత్యం చేతులను సబ్బుతో కడుక్కోవాలి, వేడి చేసిన నీరు తాగాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 20)

జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం పర్చూరు మండల కేంద్రం నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలసి రాష్ట్ర ప్రభుత్వము ప్రతి నెల 3 వ శనివారం నిర్వహించే స్వచ్చంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పర్చూరు నియోజకవర్గాని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో స్వచ్ఛంద్ర, స్వర్ణంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమం సూర్తి తో అధికారులు ప్రజా ప్రతినిధులు పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి పర్యటన మన పర్చూరు నియోజకవర్గానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(తరువాయి 4లో...)



# విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి

### రూ.64 లక్షలకు పైగా విలువైన మెడికల్ కిట్లు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టంబర్ 20)

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ పాఠశాలలకు రూ.64 లక్షలకు పైగా విలువైన మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కొండపిలోని గురుకుల పాఠశాలకు మెడికల్ కిట్టును శనివారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ స్ట్రెచ్చర్, విద్యార్థుల ఎత్తు, బరువు కొలిచే పరికరం, శరీర ఉష్ణోగ్రత, హిమోగ్లోబిన్ కొలిచే పరికరాలు, నెబులైజర్, ఫొటోస్కోప్, టార్చ్ లైట్, తదితర పరికరాలు ఉండే ఒక్కో కిట్టు రూ.30 వేలు విలువైనదని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వారి ఆరోగ్యం పైనా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని చెప్పారు. పిల్లల ఆరోగ్యానికి పూర్తి భద్రత, బాధ్యత వహించడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలని టీచర్లకు ఆయన పిలుపునిచ్చారు. స్టాఫ్ నర్స్ పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటానని మంత్రి ప్రకటించారు.

**దసరా తర్వాత లాంగ్ టర్మ్ కోచింగ్ :** నీట్‌లో తృటిలో ర్యాంకు కోల్పోయిన విద్యార్థులకు దసరా తరువాత విజయవాడలో లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐఐటి, నీట్ కోచింగ్ సెంటర్లను మూడు నుంచి పదికి పెంచి ఈ ఏడాది అడ్మిషన్లు చేపట్టామన్నారు. ఈ ఏడాది ర్యాంకులు సాధించిన 55 మంది విద్యార్థులను ఇటీవల ముఖ్యమంత్రి అభినందించి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందచేసినట్లు మంత్రి చెప్పారు. వచ్చే ఏడాది ఈ సంఖ్య 150కి తగ్గకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆయన తెలిపారు. దానికి అనుగుణంగా పనిచేయాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. తమ శాఖ ఇప్పటికే హాస్టళ్ల బలోపేతానికి చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. రూ.143 కోట్లతో మరమ్మతులు, రూ.100 కోట్లతో కొత్త భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. (తరువాయి 4లో...)

# మత్తు దిగే వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సిందే

### జిల్లా క్లీన్ అండ్ గ్రీన్ లక్ష్యం

### మద్యం సేవిస్తున్న మందుబాబులు జరభద్రం

### ప్రకాశం పోలీసుల వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న వారిలో సత్ప్రవర్తన తీసుకువచ్చేందుకు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మద్యం సేవిస్తున్నవారితో మత్తు దిగే వరకు పరిసరాలను శుభ్రం చేయించి అక్కడ ఉన్న చెత్త, చేదారాన్ని ఊడ్పించి వారితో నిప్పు పెట్టిస్తున్నారు. వారిలో ఉన్న చెడు అలవాట్లు కూడా ఈ నిప్పులలోనే కాలిపోవాలంటూ పోలీసు సిబ్బంది మందుబాబులకు కౌన్సింగ్ ఇస్తున్నారు. చేడు వ్యసనాలకు బానిసలు అవడం ద్వారా మీ కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు వారి బిడ్డల బంగారు భవిష్యత్ అంధకారం అవుతుందని పోలీసు అధికారులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అంతేకాదు వారి బిడ్డలు భవిష్యత్ మీద ఎన్నోకలలు కంటారని వారి ప్రవర్తన వల్లన కన్నకలలు కలలుగానే మిగిలి పోవటం క్షమించరాని నేరమన్నారు. ఇప్పటికైన మద్యం సేవించే ముందు మందుబాబులు ఒక్కక్షణం (తరువాయి 4లో...)





## 36మంది మత్స్యకారులకు ట్రాన్స్ ఫాండర్లను అందజేత ఎమ్మెల్యే దామచర్ల





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో వేట సాగించే 36మంది మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీతో ట్రాన్స్ ఫాండర్లను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అందించారు. ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. కొత్తపట్నం మండలం గుండమాలకు చెందిన 19 మంది, ఒంగోలు మండలం గుండాయపాలెంకు చెందిన 17 మంది మత్స్యకారులకు వీటిని అందించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మీడియాతో మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం మత్స్యకారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసులు, ఒంగోలు ఎఫ్‌డిఓ దరివేముల ఆశ, ప్రకాశం జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షుడు గొల్లపోతు పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండను పూర్తి చేసి తాగు, సాగు నీరందించాలి

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇరవై సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబుని శనివారం మర్యాదపూర్వకంగా కలక్టరేట్‌లోని ఆయిన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారి ఇరువురి మధ్య వెలుగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం జిల్లాలో త్రాగు, సాగు , పారిశ్రామిక అభివృద్ధికి నీటి వసతి కల్పించాల్సిన అవసరం పైన చర్చ జరిగింది, రాబోయే ఒక సంవత్సరంలో ముందు మొదటి దశ పనులు పూర్తి చేయడం ద్వారా 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో పనులకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మరియు అనంతరం త్వరలో పూర్తి స్థాయిలో మొత్తం ప్రాజెక్టు పూర్తి చేసే ప్రణాళికతో జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి గారు మరియు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ముందుకు వెళ్లడం జరుగుతుందనే చర్చ జరిగింది. అదే విధంగా కొద్ది రోజుల క్రితం అధికారులతో కలిసి లంకా దినకర్ పశ్చిమ ప్రకాశం జిల్లాలో పర్యటించిన కీర్తనల సామ్రాట్ త్యాగరాజు గారి జన్మస్థలం కాకర్ల సందర్శించి వెలుగొండ ప్రాజెక్టుకు అనుసంధానంగా పర్యాటక కేంద్రంగా త్యాగరాజు స్మారక చిహ్నాన్ని మరియు అయిన కీర్తనలు ప్రదర్శనల కోసం ఆడిటోరియం నిర్మాణం ద్వారా ఈ ప్రాంత విశిష్టతని, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటాలనే ప్రతిపాదన, కంభం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతాలకు, దేవాలయాలకు పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ అంశాలను గిద్దలూరు ఎంఎల్ఏ అశోక్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీల సమన్వయంతో ముందుకు సాగాలని లంకా దినకర్ పేర్కొన్నారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి





రావడం శుభపరిణామం, సంతోషకరంగా ఉందన్నారు. కలెక్టర్ కు నియోజవర్గానికి సంబంధించి ఇక్కడ ఉన్న పరిస్థితులు ఇవన్నీ కూడా వారికి వివరించే అవకాశం మనకు దొరికిందన్నారు.ఇంకా మనకేమి భయం లేదు మన సమస్యల్ని సమర్థవంతంగా మంచి నైపుణ్యంతో వారు పరిష్కరిస్తారని నమ్మకం ఉందన్నారు. ముఖ్యమంత్రి గారు కూడా వారిని ప్రత్యేక శ్రద్ధతో బాపట్ల జిల్లా అభివృద్ధిలో వారు పాలుపంచుకోవాలని వారికి బాధ్యతలు అప్పజెప్పారని, ఒక మంచి వ్యక్తి మన ప్రాంతానికి అధికారిగా రావడం మనందరికీ ఒక అవకాశమని, మన శాశ్వతంగా ఉండే సమస్యలను పరిష్కారం చేసుకునే అవకాశం మనకి దొరికిందన్నారు.కలెక్టర్ గా బాపట్ల జిల్లాలో అత్యంత సమర్థవంతంగా పనిచేసే మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలన్నారు. 2014 –2019 మధ్యకాలంలో కొంత మేరకు రోడ్లు వేసుకోవడం, ప్రతి గ్రామంలో ఘన వ్యర్థ ప్రార్థన కలెక్షన్ పాయింట్స్ గాని ప్రాసెస్ చేసి దాన్ని నుంచి సంపద సృష్టించే కేంద్రాలు తయారు చేయడం జరిగిందన్నారు. 2014 – 19 మధ్య మనము చాలా అద్భుతంగా అభివృద్ధి చేసులోవడంతో కొన్ని పంచాయితీలు అయితే రాష్ట్ర స్థాయి,దేశ స్థాయిలో కూడా అవార్డులు పొందే స్థాయికి మన పంచాయతీలు ఎదిగాయన్నారు. 2019 – 24 మధ్య అభివృద్ధి జరగలేదన్నారు. ఈ రోజు దేశవ్యాప్తంగా మోడీ , రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కేవలం కార్యక్రమాలు ప్రచారం ద్వారా ప్రజలో చైతన్యం స్పృహ కలిగించి ఆ యొక్క అంశాల మీద వారికి ఒక స్పష్టత వచ్చి దానికి అములు చేసే దానికి ప్రోత్సహించడానికి మాత్రమే ఉపయోగపడతాయిని, ప్రభుత్వ విధానాలు మౌనిక సదుపాయాలు కల్పన ఇవన్నీ కూడా దానికి తోడైతేనే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, 2024 లో మన ప్రభుత్వం ఏర్పడక దాదాపు మొదటి సంవత్సరంలో 45 కోట్ల రూపాయల తో మన నియోజకవర్గంలో పంచాయతీల పరిధిలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే గ్రామం మొత్తం కూడా ఒకేసారి డ్రైనేజి నిర్మాణం జరిగినప్పుడు మాత్రం మాత్రమే వందశాతం పూర్తి అయినట్లుని తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం జిల్లా అధికారులు, పంచాయతీ అధికారంలో ఇంజనీరింగ్ అధికారులు, అనారోగ్య సిబ్బంది ఒక సమన్వయంతో పని చేస్తే రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో ఒక సుందరమైన శుభ్రమైన గ్రామాలను తయారు చేసుకునే అవకాశం మనకి ఉందన్నారు. ఒక పద్ధతి ప్రకారం పని చేస్తే కొన్ని సంవత్సరాల్లో ఒక మంచి ఫలితాలు వస్తుందన్నారు. నియోజకవర్గంలో ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే ఒక థీమ్తో ఈరోజు పర్చూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం గురించి చాలా విస్తృతంగా అన్ని శాఖ అధికారులు కూడా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ శనివారం స్వచ్ఛంద,స్వర్ణాంధ్ర లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం, పరిశుభ్రత పై నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా సామాజిక అటవీశాఖ ద్వారా జిల్లాలో కాళీ స్థలాలు ఉన్న ప్రతి చోట ఎక్కడ వీలైతే అక్కడ మనము మొక్కలు నాటాలని, ఎలాంటి మొక్కలు ఏ ప్రాంతంలో నాటాలని వంటి అంశాలు ఇవ్వాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇండ్ల వద్ద,ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు, వీదులో, రోడ్లు కు ఇరువైపులా మొక్కలు నాటాలని మొక్కకు మొక్కకు మధ్యలో ఎంత గ్యాప్ ఉండేలా చూడాలన్నారు. బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల ఈ రెండు ప్రాంతాలలో ఒక అహ్లాదకరమైన ప్లాంటేషన్ జరగాలన్నారు. అక్టోబర్, డిసెంబర్ మధ్యలో రోడ్లకు ఇరువైపుల పసుపు రంగు లేదా ఎరుపురంగు పూలు లమొక్కలు నాటితే అహ్లాదకకరంగా ఉంటుందన్నారు. మొక్కల నాటి వాటి సంరక్షణ పై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని,స్మశానవాటికల కు భూమి కేటాయించాలని కోరడం జరిగుందని, రెండు రోజులలో నిధులు మంజూరు చేయాలని డ్వామా పి డి ఆదేశించారు. స్మశాన వాటిక ఏ కులం వారైనా వాళ్ళకి ఎలాంటి సంప్రదాయ ఉన్నాయి దాని అర్థం చేసుకుంటూ భూమి చూపించాలన్నారు. ప్రభుత్వ భూమి తక్కువగా ఉంటే జిల్లాలో ఎవరైనా డొనేట్ చేయడానికి ముందుకు వస్తే పరిశీలించాలని, ఎక్కడ మనకు వీలే లేదు అన్నప్పుడు భూసేకరణానికి ఎంత డబ్బు ఖర్చవుతుందని నివేదికను15 రోజుల లో పంపించాలని ఆర్డీఓ ను ఆదేశించారు. ప్రభుత్వ భూమి లేక పోతే అప్పుడు ల్యాండ్ పూలింగ్ చేయాల్సిన అవసరం వచ్చిందో ఆ ప్రపోసల్ పంపించాలని ఆర్డీఓను ఆదేశించారు. ప్రభుత్వ వసతి, గురుకులాలూ ప్రోమో కేర్ సెంటర్ ప్రపోజల్ కూడా ఆ అడిగారు మనకు జిల్లాలో బాపట్ల చీరాలలో ప్రపోజల్ ఉన్నదన్నారు. మాటూరు సిహెచ్ సి కూడా ప్రోమో కేర్ మనకు వీలైతే దాని ప్రపోజల్ పంపించాలని, లేకపోతే ఆసుపత్రిని సమగ్రంగా డెవలప్ చేయడానికి సిఎస్ఆర్ లోనించిన తీసుకొని ఆసుపత్రిని డెవలప్మెంట్ చేస్తామన్నారు. జిల్లాలో వర్షాలు పడుతున్నాయని దీంతో దోమలు అభివృద్ధి చెందుతాయని దీని ద్వారా జ్వరాలు రావడం జరుగుతుందని దోమ కాటు వల్ల వైరల్ ఫీవర్స్ వస్తాయిని దీని గురించి విస్తృతంగా ప్రజలు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రజలందరు రెండు విషయాలను గుర్తు పెట్టుకొంటె, మిగిలినవి ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రజలందరికీ నేను రెండు విషయాల చెప్పుతున్నాను, ఇంటి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం, మీరు తాగే నీళ్ళని వేడి చేసి చల్లారింది తాగండి ముఖ్యంగా పిల్లలకి తాగండి ఈ రెండు పనులు మీరు చేసుకొంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. ఈ మూడు మీరు చేస్తే మిగతాన్ని ప్రభుత్వ యంత్రాంగం చేస్తుందని, జిల్లాలో ఈ సీజన్ కూడా విజయవంతంగా దాటుతామన్నారు. అలాగే ఎక్కడైనా పిల్లలకి మెరుగైన వైద్య సేవలు అవసరం ఉన్నా సరే కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరైనా అదనంగా డబ్బు అడుగుతా ఉంటే లేదా మనకి ఇంకా ఇక్కడ సరిపోవడం లేదు అంటే ఈ నెంబర్ కి కాల్ చేయండి మీకు మన వైద్యులు మిమ్మల్ని సంప్రదించి మీకు సరైన మార్గదర్శన చేసి మంచి ఆరోగ్యం సేవలు వచ్చేటట్టు చూస్తారని తెలియజేస్తున్నాను. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే తో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కళాశాల నుండి జడ్పీ హైస్కూల్ వరకు పాఠశాల కళాశాల విద్యార్థులు, జిల్లా అధికారులు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే కలెక్టర్ గారి ఇద్దరూ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు,ఈ ర్యాలీ రాజీవ్ సర్కిల్ చేరుకున్న అనంతరం మానవహారం నిర్వహించి అందరి చేత పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్‌రావు, ఆర్డీఓ గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారిని అన్నపూర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు దిగే వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సిందే




అలోచించాలని పోలీసు సిబ్బంది మందుబాబులకు సూచిస్తున్నారు. మద్యం సేవించే ఒక్కరిలో మార్పు వస్తే మీ కుటుంబ అంతా బంగారుమయం అవుతుందన్నారు. మందు బాబులు మద్యం సేవించి హల్ చల్ చేస్తే మొదటి తప్పుగా భావించి బహిరంగ ప్రదేశాల్లో శుభ్రం చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలను గుర్తించి డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారి పై నిఘా పెట్టామన్నారు. మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులు పెట్టిన, మహిళలను అల్లరి చేసిన అలాంటి వారి చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించిన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమన్నారు.



## విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

త్వరలోనే మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణానికి మరో రూ.200 కోట్ల రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఓ జయ, డబ్ల్యూహెచ్ఓ శ్రీనివాసాచారి, ఎనిమిది మంది గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, హెల్త్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## బాధిత కుటుంబ సభ్యులకు ఆవుల కృష్ణారెడ్డి నిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన పొదిలి సిఐ, ఎస్ఐ మానవత కమిటీ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 20)**

కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం మొత్తం ఎలా విచ్చిన్నం అవుతుందో నేటి సమాజంలో ఎన్నో సంఘటనలు మన కళ్ళముందు నిత్యం చూస్తూనే ఉన్నాము.అలాంటి కుటుంబాలకు బాసటగా,ఆసరాగా,భరోసా కల్పించిన ప్రముఖ వ్యాపారస్తులు పొదిలి మండలం ఓబులక్కపల్లి వాస్తవ్యులు ఏ పి ఆర్ గ్రూప్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి మానవత స్వచ్ఛంద సంస్థ పొదిలి శాఖ ద్వారా రూ.5000ల విలువ కలిగిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలనే బాధ్యతను తీసుకుని నిర్విఘ్నంగా నడిపిస్తున్నారు.అందులో భాగంగా ఇటీవల పొదిలి నగర పంచాయితీ పరిధిలోని లక్కిశెట్టి పాలెంలో స్వర్గస్తులైన లింగంగుంట ప్రకాశరావు, మాదిరెడ్డిపాలెంలో స్వర్గస్తులైన దాసరి చిన్న కాశయ్య, జగనన్న కాలనీలో స్వర్గస్తులైన, మానవత సంస్థ అంత్యక్రియలు చేసిన సురేష్ తల్లికి పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మానవత సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాల గూర్చి తెలుసుకుని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా అధ్యక్షులు కాకునూరి యల్లమందారెడ్డి, పొదిలి శాఖ అధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శి షేక్ రసూల్ మహమ్మద్, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, గౌరవ ఛైర్మన్ మువ్వల పార్థసారథి, డైరెక్టర్ అవులూరి యలమంద, ఏఐ అశోక్ బండి, వరికుంట్ల వినోద్ రాజ్, షేక్ ఖాదర్ భాషా, సంధాని, తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్ వేడుకలు జయప్రదంగా నిర్వహించాలి

## అధికారులు సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి
## జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 20)

బీచ్ ఫెస్టివల్ వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎండిఓలతో శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా వేడుకలు అత్యంత వైభవంగా జరపాలని కలెక్టర్ చెప్పారు. ఈ నెల 26 వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించే బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ప్రారంభిస్తారన్నారు. 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారన్నారు. సూర్యలంక తీరం వెంట ఒక కిలోమీటర్ పొడవునా సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో వేడుకలు జరపడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. తొలి రోజు 2 లక్షల మంది పర్యాటకులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భారీ స్థాయిలో ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా జయప్రదంగా వేడుకలు నిర్వహించాలన్నారు. 80 ఫుడ్ కోర్టులు ఉండాలని, అందులో వెజ్, నాన్ వెజ్ స్నాక్స్ వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలు జరిగే ప్రాంతంలో సుమారుగా 10 నుంచి 15 వేల కుర్చీల సిట్టింగ్ ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. వేడుకలకు వచ్చే పర్యాటకులను కనువిందు చేసేలా లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిల్వనుందని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బీచ్ వద్ద ప్రజలు స్వేచ్ఛగా ఆడుకోటానికి సౌకర్యం ఉండాలన్నారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ లో పారా గ్లైడింగ్, కయాకింగ్, స్పీడ్ బోట్, పారా సైలింగ్, ఫోర్ వీలర్ రైడ్స్, తదితరమైనవి ఎగ్జిబిషన్ లో ఉండాలన్నారు. ప్రజల ఆడుకోటానికి ఏ ప్రాంతంలో, ఏ క్రీడలు ఉంటున్నాయో, ఏయే ఆటలు ఉంటాయో,... టైం టేబుల్ ప్రచార బోర్డులలో పొందుపరచాలన్నారు. ఫుడ్ కోర్టుల వద్ద ప్రజలకు అందుబాటులో ఉండే ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజలకు ఎలాంటి అనారోగ్యం కలగకుండా ఫుడ్ ఇన్స్పెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. బీచ్ ఫెస్టివల్ ముగిసేంతవరకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల భద్రత ఏర్పాట్ల బాధ్యత మెరైన్ పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులదేనన్నారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్‌కు నియమితులైన అధికారులు మీ విధి నిర్వహణలో స్పష్టత, చిత్తశుద్ధి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా, అధికారులు వేగంగా పనులు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రధాన వేదిక బాధ్యత బాపట్ల ఆర్డీఓదేనన్నారు. హెలిప్యాడ్ ఇంచార్జిగా చీరాల ఆర్డీఓ వ్యవహరిస్తారని, పరిమిత పాస్ లు, డ్యూటీ పాస్ లు ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో ఉండే జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులకు డ్యూటీ పాస్, వాహన పాస్‌లు, ఇలా ఆరు రకాల పాస్‌లు ఇవ్వాలని, ఆ ప్రాంతంలో మండల సర్వేయర్ ని ఒక్కొక్క ప్రాంతానికి నియమించాలన్నారు. ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి పేరలి కెనాల్ నుంచి నూతనంగా మరో మార్గాన్ని ఏర్పాటు చేసేలా ఆర్డీఓ, తహశీల్దార్, మండల సర్వేయర్, ఎస్ఐ, సిఐలు కలిసి పరిశీలించాలన్నారు. ఫుడ్ కోర్టులకు డి ఎస్ ఓ ఇంచార్జిగా ఉంటారని, జిల్లా కలెక్టర్ ఆదేశాలను 24 గంటలలో పూర్తి చేయాలన్నారు. ఫుడ్ స్టాల్స్ వద్ద అగ్నిమాపక నియంత్రణ వాహనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యంపై డిపిఓ, యంపిడిఓ లు పర్యవేక్షణ ఉండాలని, తాగునీటి కోసం పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు 250 మీటర్లకు సెక్టార్ ఇంచార్జిలను నియమించుకోవాలన్నారు. బ్యారికేడింగ్ ఆర్అండ్‌బి అధికారులదేనని ఆదేశించారు. ఆటల పోటీలకు జడ్పీ సిఈఓ బాధ్యత వహిస్తారన్నారు. వేడుకల పై ప్రతిరోజు క్షేత్ర పరిశీలన, కలెక్టరేట్లో సమీక్ష, వీక్షణ సమావేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, ఉప కలెక్టర్ సాయి బాబా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, రాష్ట్ర పర్యాటక రంగం ప్రోగ్రాం ఆఫీసర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం వలన మనుషులు ఆరోగ్యంగా ఉంటారు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో " స్వర్ణ ఆంధ్రా -స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంను విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రో. నిర్మలమని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం, ఉప కులపత, విశ్వవిద్యాలయ రీజిస్ట్రార్ ఆదేశాల మేరకు ఘనంగా విశ్వవిద్యాలయంలో చేతులు శుభ్రపరుచుకొనుట, చెట్లు నాటే కార్యక్రమం జరిగాయి. ప్రో. ఎన్.నిర్మలమని అధ్యక్షోపన్యాసంలో భాగంగా విశ్వవిద్యాలయం లో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు, చేతులను శుభ్రపర్చుకునుట, మొక్కలు నాటుట వలన , మనుషులు ఆరోగ్యంగా ఉంటారు, గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది అని, అదే విధంగా విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానం లో ఓసీడీజీ రాజమోహన్, సీఈ సోమశేఖర్, మొక్కలు నాటడం జరిగింది. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర యొక్క ఉపయోగాలను, స్వచ్ఛ ఆంధ్ర ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థుల ద్వారా, ప్రతిజ్ఞను, అక్వా కల్చర్ విభాగ అధ్యాపకులు డాక్టర్ సురేష్ వివరించారు. ముగింపు ఉపన్యాసంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ , విశ్వవిద్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమంలో మేలు ప్రజలకు విద్యార్థిని, విద్యార్థులకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం నుంచి శ్రీనివాస్, అశ్వత్ నారాయణ, వెంకట్, సాయి, ప్రసాద్ అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ ఎం ప్రసన్న కుమార్, ఏడుకొండలు, కాశీ, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# యర్రగొండపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

## మొక్కలు నాటిన టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 20)

యర్రగొండపాలెం పట్టణంలోని బాలికల మినీ గురుకులం పాఠశాల, బాలుర గురుకుల పాఠశాలలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. అనంతరం పాఠశాల గ్రౌండ్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను డోజర్ తో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి, తమ గ్రామాలను చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వానపాముల ఎరువు (వర్మి కంపోస్ట్) తయారీ విధానం పై పలు సూచనలు





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 20)

మండలంలోని కూటగుండ్ల, పెద్ద దాసర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఆత్మ, ఒంగోలు వారి సహకారంతో వానపాముల ఎరువు (వర్మి కంపోస్ట్) తయారీ విధానంపై వ్యవసాయ శాఖ, ఆత్మ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించడం జరిగింది. పశువుల వ్యర్థాలు, పంటల అవశేషాలను ఉపయోగించుకొని తక్కువ ఖర్చుతో వర్మి కంపోస్ట్ యూనిట్ నిర్వహణ పద్ధతులను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులకు తెలియజేశారు. గత కొన్ని దశాబ్దాలుగా రసాయనిక ఎరువుల ప్రభావంతో జీవం కోల్పోయిన పంట పొలాలను బాగు చేసుకునే పద్ధతులలో భాగంగా రైతులు రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా వర్మి కంపోస్ట్ ఎరువులను తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే తయారు చేసుకొని వాడుకున్నట్లయితే పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను పొందవచ్చు అన్నారు. వర్మి కంపోస్టులో స్థూల పోషకాలతో పాటు పంటలకు ఎంతో అవసరమైన సూక్ష్మ పోషకాలు కూడా మెండుగా లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ, కనిగిరి ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ సురేఖ వర్మీ కంపోస్ట్ తయారీలో రైతులు పాటించవలసిన మెలకువలను వివరించారు. వర్మీ కంపోస్ట్ యూనిట్ ద్వారా ఎరువుల ఉత్పత్తి తో పాటు వానపాముల ఉత్పత్తిని కూడా చేసుకొని అవసరమైన వినియోగదారులకు అమ్ముకున్నట్లయితే మంచి లాభాలను ఆర్జించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంద్ర కాశయ్య, రైతులు మాల్యాద్రి, వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్య శక్తివంతమైన ఆయుధం మార్కాపురం డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 20)

పెద్దారవీడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని మార్కాపురం డిప్యూటీ డిఈఓ.శ్రీనివాస రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి 2 ఎస్ వి సి హెచ్ సుబ్రమణ్యం సందర్శించారు. సందర్శన సమయంలో ఉపాధ్యాయుల హాజరు పట్టి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్య శక్తివంతమైన ఆయుధమని దాన్ని విద్యార్థులకు అందించడానికి ఉపాధ్యాయులందరూ ఆత్మ సంతృప్తి మేరకు విధులు నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమం లో నేర్చుకున్న అంశాలను వినియోగించి విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం పాటుపడాలని కోరారు. ఎంఈవో 2 ఎస్‌వీసీహెచ్ సుబ్రమణ్యం, హెడ్ మాస్టర్ కనకదుర్గ, నోడ్ ఆఫీసర్ సరే నాయక్, కాంప్లెక్స్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, మండలంలోని అన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింగాల రూబెన్ మృతికి టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు నివాళి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 20)

మండలంలోని తంగిరాలపల్లి ఏసీ పాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త లింగాల రూబెన్ మృతి వార్త తెలుసుకొని శనివారం ఆయన పార్థివదేహానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు ఏపీఆర్‌డీసీ డైరెక్టర్ నక్కా శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లింగాల అబ్రహం, ప్రకాశం జిల్లా బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య, లింగాల ఇజ్రాయిల్, కూటమి నాయకులు నివాళులర్పించారు.

# సర్టిఫికెట్లు కోసం కలెక్టరేట్ వద్ద కాలేజీ విద్యార్థిని వల్లెపు రాజేశ్వరి ధర్నా

## ఎస్ఆర్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

ఒంగోలులోని ఎస్ఆర్ జూనియర్ కాలేజి యాజమాన్యం ఒక విద్యార్థిని వల్లెపు రాజేశ్వరి కి సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడంతో, ఆవిషయాన్ని జిల్లా ఆర్ఐవో దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోవడంతో కలెక్టరేట్ వద్ద తన తల్లితో కలసి శనివారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి, వినోద్, రాజశేఖర్, కార్తీక్, రాజు మద్దతు తెలిపారు. విద్యార్థిని మాట్లాడుతూ ఎస్ఆర్ కాలేజీలో మొదటి సంవత్సరానికి సంబంధించిన పుస్తకాలను కాలేజీలో కాకుండా సీనియర్ దగ్గరనుండి తీసుకుని ఉపయోగించుకున్నాను. పుస్తకాలు కాలేజీ వద్ద మాత్రమే కొనాలని, కొనకపోయినా పుస్తకాల ఫీజును మాత్రం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండవ సంవత్సరం తప్పనిసరిగా కొనాలని లెటర్ రాపించుకున్నారు. రెండవ సంవత్సరం అనంతరం డిగ్రీ చదవడానికి సర్టిఫికెట్లు అడిగితే మొదటి సంవత్సరం పుస్తకాలు తీసుకోకపోయినా మాకు సంబంధం లేదు ఫీజు మాత్రం కట్టాల్సిందే అని డిమాండ్ చేశారు. డబ్బులు కట్టలేనప్పుడు కాలేజీలో ఎందుకుచేరారు. మీరు ఎవరికైనా చెప్పుకోండి, ఎవరికైనా చెబితే సర్టిఫికెట్ మీద బ్యాడ్ అని రాస్తాను అని బెదిరించారు. ఈ విషయాన్ని జిల్లా ఆర్ఐవో దృష్టికి తీసుకుపోయినా న్యాయం చేయలేదు. ఒకవైపు డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమవుతున్నాయి, మరోవైపు నాకు సర్టిఫికెట్లు చేతిలో లేకపోవడంతో ఆందోళనగా వుందన్నారు. నా సమస్యను ఈ నిరసన రూపంలో వ్యక్తపరిచి, కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి, న్యాయం కోసం పోరాడతానని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలేజీ ఆవరణలో పుస్తకాలు అమ్మకూడదు అని ఒకవైపు చట్టం చెబుతున్నా నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడమే కాకుండా బలవంతం చేయడం సరైనది కాదు. విద్యార్థులను ఒత్తిడికి గురి చేసే ఈ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినోద్ మాట్లాడుతూ ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకుండా ఇష్ట రీతిగా కాలేజీలను నడపడమే కాకుండా ఫీజుల విషయంలో విద్యార్థులను ఒత్తిడికి గురి చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుంది. జిల్లా అధికారులు ఎస్ఆర్ జూనియర్ కాలేజీని పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఆర్ కాలేజీ ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.





## నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం వద్ద గుండ్లకమ్మ వాగు ఉధృతి

### భక్తులను సురక్షితంగా రక్షించిన పోలీసులు, ఆలయ అధికారులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 20)

రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం శనివారం ఉదయం భక్తులు దైవ దర్శనానికి వచ్చి ఉన్న సమయంలో, వర్షాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుండ్లకమ్మ వాగులో ఉధృతి ఒక్కసారిగా పెరిగింది. ఈ పరిస్థితిని గమనించిన ఆలయ అధికారులు, ఈఓ, మరియు స్థానిక పోలీస్ సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టారు. పోలీసులు, అధికారులు ట్రాక్టర్లు, తాడు సాయంతో భక్తులను సురక్షితంగా వాగును దాటించి, వారి ఇళ్లకు పంపించారు. ఎవరికి కూడా ఎలాంటి ప్రమాదం జరగకుండా భక్తులను రక్షించగలిగారు. మధ్యాహ్నం తర్వాత భక్తులను ఆలయానికి అనుమతించరలేదని అధికారులు స్పష్టంగా తెలిపారు. ప్రత్యేకంగా, రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు స్వయంగా చిన్న పిల్లలను వాగును దాటించడంలో సహాయం చేసి, వారి భద్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపారు. భక్తులకు అపాయం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని పోలీసులు తెలిపారు.

## రామసుబ్బారెడ్డికి రూ.10 లక్షల ఎల్ఓసి అందించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 20)

మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామానికి చెందిన ముక్కామల రామసుబ్బారెడ్డి ఇటీవల కాలేయ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నానక్ రామగూడలోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స అవసరమని డాక్టర్లు చెప్పారు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో వారు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధికి లెటర్ ఆఫ్ క్రెడిట్ కు ప్రతిపాదనలు పంపారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.10 లక్షల రూపాయలు మంజూరు చేశారు. శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా హైదరాబాద్‌లోని స్టార్ ఆసుపత్రికి వెళ్లి రోగిని పరామర్శించి ప్రభుత్వం మంజూరు చేసిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను అందజేశారు. అనంతరం డాక్టర్లతో రోగి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందజేయాలని కోరారు. ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించవచ్చని వారికి తెలిపారు. అంతే కాకుండా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకుని ఇంటికి రామసుబ్బారెడ్డి చేరుకుంటారని ఆకాంక్షించారు.

## కలెక్టర్‌ను కలిసిన ఏపీ మాల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

ప్రకాశం జిల్లా నూతన కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన పి రాజబాబుని వారి కార్యాలయంలో ఏపీ మాల కార్పొరేషన్ ఛైర్మన్ డా. పెదపూడి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పలు అంశాలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ ఆస్తుల పరిరక్షణ, బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు.

# పారిశుద్ధ్య కార్మికుల కష్టం తెలిసిన వ్యక్తి సీఎం చంద్రబాబు

### అసత్య ప్రచారాలు ఆపకపోతే బొల్లాపై పరువునష్టం దావా
### వినుకొండ అభివృద్ధి, వరికెపూడిశెల ప్రాజెక్టుపై చర్చకు సిద్ధం
### వినుకొండలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీ వీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 20)

రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికుల కష్టం తెలుసుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని,అందు కే వారి సంక్షేమం కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. వైకాపా ప్రభుత్వంలో వారిని గాలికి వదిలేశారని, కనీసం మాస్క్, గ్లౌజ్ కూడా ఇవ్వలేదన్నారు. కానీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత పారిశుద్ధ్య కార్మికుల్లో శాశ్వత ఉద్యోగులకు రూ.కోటి బీమా, రూ. పది లక్షల జీవిత బీమా, 33 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు,ఔషధాలు అందిస్తున్నామన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా వారికి బట్టలు, మాస్కులు, గ్లౌజ్‌లు అందించాలని నిర్ణయించాం. త్వరలోనే అందిస్తామన్నారు. శాశ్వత కార్మికుల తరహాలోనే ఒప్పంద కార్మికులకు కూడా వస్త్రాలు, ఇతర సామాగ్రి అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఆస్పత్రి ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగానే పారిశుద్ధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జీవీ



ఆంజనేయులు ప్రారంభించారు. ఆస్పత్రి ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులతో ముఖాముఖి నిర్వహించి వాళ్ల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అక్కడ ప్రధాని మోదీ స్వచ్ఛతాహీ సేవకు, ఇక్కడ చంద్రబాబు స్వచ్ఛాంధ్రకు పిలుపునిచ్చి ఎంతో బాగా అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి 86లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎక్కడికక్కడ వదిలేసి పోతే, దానికి శుభ్రం చేయడంతో పాటు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నా మన్నారు చీఫ్‌విప్ జీవీ. ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేస్తున్నామన్నారు. కొత్తగా డంపింగ్ యార్డులు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నాన్నట్లు తెలిపారు. జగన్ చేసిన రూ.10లక్షల కోట్ల అప్పులు తీర్చుతునే సూపర్ సిక్స్ పథకాలు అందిస్తున్నామని, సంక్షేమ పథకాల్లో ఏపీని దేశంలోనే నెంబర్-1 స్థానంలో నిలిపిన సమర్థ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, బీజేపీ నాయకులు మేడం రమేష్, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**వరికెపూడిశెలను పూర్తి చేస్తాం**

వరికెపూడిశెల ప్రాజెక్టుకు 1925కోట్లు ఇచ్చిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చీఫ్‌విప్ జీవీ కచ్చితంగా రానున్న రోజుల్లో అది పూర్తి చేస్తామన్నారు. పర్యావరణ అనుమతులకు కట్టాల్సిన డబ్బు కూడా చెల్లిస్తామన్న జీవీ ఆ ప్రాజెక్టుకు పైసా డబ్బులు తేలేని, ఇటుక కూడా పెట్టని మాజీ ఎమ్మెల్యే బొల్లా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. గురువింద గింజకు కింద నలుపు తెలియదు అన్నట్లు బొల్లా ప్రవర్తిస్తున్నారని నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హితవు పలికారు.

**బొల్లా విషప్రచారాలపై పరువునష్టం దావా**

మాజీ ఎమ్మెల్యే బొల్లా ఇంకా అదుపు తప్పితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, పరువు నష్టం దావా కూడా వెయ్యాల్సి ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. రోజురోజుకీ దిగజారి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి వెధవల్ని వినుకొండ ప్రజలు చాలామందిని చూశారన్నారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని వినుకొండలో జరిగిన అభివృద్ధి గురించి ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్నారు.

# మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)

మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయం నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీఎం స్వనిధి 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి అధ్యక్షత వహించారు, అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా పేరుతో మహిళల కోసం ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు, మెప్మా ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు ఆయన సూచించారు, మహిళలు ఇంటికి పరిమితం కాకుండా ఆర్థికంగా ఉపాధిపరంగా ముందుకు నడవాలని కోరారు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు కథనాలు ప్రచారం చేయవద్దని ఆయన హెచ్చరించారు, అనంతరం మెప్మా సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోని ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, కార్పొరేటర్లు , బ్యాంకు ప్రతినిధులు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా విలువైనవని ప్రజలు వారికి సహకరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల ను సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.మీరు పని చేసే



సమయం లో ప్రభుత్వ ము అందజేసిన షర్ట్,హెల్మెట్ తప్పని సరిగా వాడుకోవాలని చూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశల మేరకు పారిశుద్ధ్య కార్మికుల ను ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద పెద్ద స్టార్లు సినిమా నటులు, క్రికెట్ స్టార్స్ వాళ్ళతో జరిగే ఒక సరదాగా మాట్లాడే దాని కార్యక్రమం కాఫీ విత్ కారణమని హిందీలో బాంబేలో ఢిల్లీలో చేస్తారని,అలాంటిది మన ఊర్లో చేసుకోవడం ఫస్ట్ అఫ్ అల్ వినూతన ఆలోచన ఎమ్మెల్యే గారిది మరియు మన పంచాయతీ అధికారులదని, చాలా సంతోషంగా ఉందని, మీకు తోడుగా మేము ఉన్నామని తెలియజేసేదే ఈ సన్మాన కార్యక్రమని, మీరు చేస్తున్న వృత్తి చాలా పవిత్రమైనవి అందరూ సమాజంలో అందరు కూడా ఒక్కొక్క భాగస్వామ్యంలో పనిలో ఉన్నారు. డాక్టర్ గా పనిచేస్తాడు, ఇంజనీర్ ఒక పని చేస్తాడు, మీరు కూడా పని చేస్తున్నారు. పరిశుభ్రత ఒకటి బాగుంటే ఎలాంటి ఇబ్బందులు కూడా రావు ఆరోగ్యపరమైనది ఎన్నో రకాల జబ్బులు అసలు రాకుండా మనం చూడవచ్చు దాంతో పాటు మీ ఆరోగ్యం కూడా మాకు చాలా ముఖ్యమని తెలిపారు. మీకు గ్లౌస్ కూడా ఇవ్వాల్సివుందన్నారు. మీకు కూడా ఒక హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తాం రాబోయే రెండు వారంలో ఏర్పాటు చేయాలని పంచాయతీ మరియు మున్సిపాలిటీలో ఉన్న అన్ని సపాయికర్మచారిలోని వాళ్లకే ఆరోగ్య శిబిరాలను కూడా పెట్టాలన్నారు. మీరు కూడా ఆరోగ్యంగా ఉండండి మీకు కావాల్సిన మందులు ఉచితంగా ఇస్తాం, అలాగే మహిళలు మీ పిల్లలకు కూడా ప్రత్యేకమైన స్పెషలిస్ట్‌ను పెట్టి హెల్త్ క్యాం పెడతామని, దాన్ని ఉపయోగించు కోవలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువలతో సన్మానించారు. కార్మికులకు వివిధ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, ఆర్డీఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసమే సిఎం రిలీఫ్ ఫండ్

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
### 72 మంది లబ్ధిదారులకు రూ.46,06,737 చెక్కులు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 20)

పేదల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి.ఎం.ఆర్.ఎఫ్ ) చెక్కులను అందించడమే దీనికి నిదర్శనం అన్నారు. కొండపి నియోజకవర్గంలోని అర్హులైన 72 మంది లబ్ధిదారులకు రూ.46,06,737 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య ఖర్చుల వలన పేదలెవరూ ఆర్థికంగా చితికి పోకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తన నియోజకవర్గంలో ఇప్పటివరకు 817 మందికి రూ.6,95,28,782 ఆర్థిక ప్రయోజనం కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమాను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. 'సంజీవని' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాల సమాచారాన్ని భద్రపరుస్తున్నట్లు తెలిపారు. దీనివలన అనవసరంగా ఆసుపత్రికి వెళ్లకుండా ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికే తెలియజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి స్వామి స్పష్టం చేశారు.

## చీరాల ఇంజినీరింగ్ కాలేజి (అటానమస్)లో ఘనంగా డిప్లొమా డే వేడుకలు




(షణ్ముఖ వెలుగు, చీరాల, సెప్టెంబర్ 20)

స్థానిక చీరాల ఇంజినీరింగ్ కాలేజి (అటానమస్)లో విద్యార్థులు డిప్లొమా డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బాపట్లకు చెందిన శాస్త్రవేత్త, ఎంటర్ప్రెన్యూర్ డాక్టర్ అనంత నగేష్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కొల్లి రవికుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనంత నగేష్ బాబు మాట్లాడుతు ఆయన తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు, ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులకు మంచిగా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తయారుకావాలని, విద్యార్థుల ఐడియాలను స్టార్టప్ల గా మలిచేలా ప్రొత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. విద్యార్థులలో ఉన్నంత ఉత్సాహం ఇంకెవరికి ఉండదు అని చెప్తూ ఆ ఉత్సాహన్ని మరియు జ్ఞానాన్ని కలిపి విజయం సాధించాలని కోరారు. కళాశాల సి.యి.ఓ శ్రీ వేణు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియచేసారు. అనంతరం ప్రిన్సిపాల్ డా. డీ. జగదీష్ మాట్లాడుతూ విధ్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా టెక్నికల్ కార్యక్రమాలలో కూడా ఉత్సాహం గా పాల్గొనాలన్నారు. ఈ సభ లో వీరితో పాటుగా సీఈసీ హెచ్ఒడి భవాని శంకర్, డిప్లొమా ఇంచార్జ్ కె. రాజ్యలక్ష్మి, ఇతర విభాగాధిపతులు ఎం. అసీర్వాదం, పీ. రజని, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమన్ని విజయవంతంగా జరిపించారు. భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు జరుగుతాయని తెలియచేసారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

## రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి









**(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 20)**
గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతగా పచ్చదనంతో విరాజిల్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత పది నెలల నుండి ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుచున్నదని, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం కొండపి నియోజకవర్గం, టంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీకాలనీలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొని రహదారి వెంబడి, గృహాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు పండ్ల మొక్కలను ఇవ్వడంతో పాటు రహదారుల వెంబడి, ప్రభుత్వ భూముల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాలయాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుచున్నదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించుకోవడంతో పాటు పారిశుధ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రజలను భాగస్వాములను చేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం వలన రాష్ట్ర ఆనందదాయకంగా, ఆరోగ్యదాయకంగా ఉంటుందన్నారు. ప్రతి ఇంటిలో వేరు చేసిన తడి చెత్త, పొడి చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సంపద సృష్టించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ముఖ్యమంత్రి మాచర్ల నియోజక వర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనుచున్నారన్నారు. ప్రజలందరు ప్లాస్టిక్ బ్యాగులను నిషేధిస్తూ, క్లాత్ బ్యాగులను వాడాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ప్రతి పల్లె స్వచ్ఛ పల్లెగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని, ఆ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ప్రభుతం చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్దే లక్ష్యంతో పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. మురుగు కాలువల ఏర్పాటు, స్మశానం ఏర్పాటు, ఇళ్ళ పట్టాల మంజూరు మరియు జాతీయ రహదారి కనెక్టివిటి గురించి ఈ కాలనీ వాసులు ప్రస్తావించడం జరిగిందని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా కాలనీ వాసులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు మొక్కలు చొప్పున ఇవ్వడం జరుగుచున్నదన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ అనే నినాదాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబర్ మాసం నుండి ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలసి టంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ కాలనీకి రావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని, ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వలన చాలా చాలా అనర్ధాలు ఉన్నాయని, వాటిని తగ్గించుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు దాని నుంచి సంపద ఎలా సృష్టించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, సర్క్యులర్ ఎకానమీ అనే పాలసీని ప్రవేశ పెట్టారన్నారు. వీటిపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. ప్రతి కుటుంబం తన ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల్లో భాగస్వాములై నా ఇల్లు, నా వార్డు, నా గ్రామం, నా మండలం, నా జిల్లా, నా రాష్ట్రం, నా దేశం పరిశుభ్రంగా, పచ్చదనం గా ఉండాలి అనే లక్ష్యంతో కృషి చేసి భావితరాలకు మంచి సమాజాన్ని అందించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. బాపూజీ కాలనీ ప్రజలు కొన్ని సమస్యలను తెల్పడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అయితే కాలనీ వాసులు కచ్చితం తమ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనం పెంపొందేలా ప్రతి కుటుంబం భాద్యతతో పనిచేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఈ సందర్భంగా కాలనీ వాసులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా క్లాప్ మిత్రులతో కలసి మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, సర్పంచ్ మమత, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే శిక్ష తప్పదు

ఎంతటి వారైనా సరే శిక్ష నుంచి తప్పించుకోలేరు
జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కఠిన చర్యలు
ఎస్ఐ వి వేమన




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 20)**
పొదిలి సర్కిల్, పొదిలి పట్టణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఎవర్ని ఉపేక్షించేది లేదని శిక్ష తప్పదు అంటూ మద్యం బాబులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎవరైనా మద్యం సేవించాలంటే వారి నియమ, నిబంధనలు పాటించాలని లేకపోతే జైలు శిక్ష తప్పదు అంటూ ఎస్ఐ వేమన హెచ్చరించారు. నగర పంచాయతీలోని మద్యం సేవించి కాళీ సీసాలు వదిలిపెట్టినా లేక పగలగొట్టి సీసాలు విచక్షణ రహితంగా వేసిన వెంటనే నగర పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి తెలియజేయాలని ఎస్ఐ వేమన తెలిపారు. ఇప్పుడు, ఎప్పుడు అయినా సరే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని ఎస్ఐ వేమన స్పష్టం చేశారు.

# కాలుష్య నిర్మూలన - పర్యావరణ సంరక్షణకు మొక్కలు నాటిన ప్రకాశం జిల్లా పోలీసులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**
ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయం, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డిఎస్పీ లు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను గుణపం, పారలతో తొలగించారు. అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతన్నారు. వాహనాల వాడకాన్ని తగ్గించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని సూచించారు. మనం పీల్చే ప్రాణవాయువు చెట్ల నుండే లభిస్తుందని, కాలుష్యం వల్ల జీవరాశు లు అంతరించిపోతున్నాయని గుర్తు చేశారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా నిరుద్యోగ యువతకి ఉచిత శిక్షణ

## అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 20)**
అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా నిరుద్యోగ ఎస్సి, ఎస్టీ,బీసీ, ఓసీ యువతకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఏపీ అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి ప్రసన్న వెంకటేష్ శనివారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఐబీపీఎస్,ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ వంటి పోటీ పరీక్షల కోసం తిరుపతి, విశాఖపట్నం కేంద్రాలుగా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. శిక్షణా కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కలిస్తామన్నారు.ఈ నెల 24 నుంచి అక్టోబర్ 6 వరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆయా జిల్లా కేంద్రాల్లో 12.10.2025 స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి ఆ టెస్ట్ లో మెరిట్ సాధించిన వారికి రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయింపు జరుగుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 949686306 సంప్రదించాలని తెలిపారు.

# మాజీ మంత్రి సురేష్‌ను పరామర్శించిన అన్నా రాంబాబు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 20)**
హైదరాబాద్ లోని తన నివాసం నందు అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యులు, కొండేపి నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని శనివారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

## నేషనల్ జేసీగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

## శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 20)**
దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిడిఎమ్ఏఐ)నేషనల్ జాయింట్ సెక్రెటరీగా ఎస్ ఆర్ సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ అసోసియేషన్ 34వ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్‌లోని గ్రాండ్ కాకతీయ హెూటల్ జరిగింది. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బిడిఎమ్ఏఐ ప్రతినిధులు హాజరు కావడం విశేషం. మన దేశానికి చెందిన బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కు అంతర్జాతీయంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు వున్న విషయం అందరికీ తెలిసిందే. డాక్టర్ ఏలూరి ఫార్మా రంగం ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఉమ్మడి రాష్ట్రంతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా బాధితులకు ఉచితంగా మెడిసిన్, మాస్క్ లు, శానిటైజర్ తదితర ఉచిత సేవలను అందించడం జరిగింది. ఆ సందర్భంగా ఆయన చేసిన సేవలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశంసించడం విశేషం. ఈయన సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరోవైపు సామాజిక ప్రజా ఉద్యమాలను నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. బల్క్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డికి పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు వున్న బల్క్ అసోసియేషన్ కు జాయింట్ సెక్రెటరీ గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు, తద్వారా దేశం మరింత వేగంగా ముందుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే ఫార్మా రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బల్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు, కేంద్ర మంత్రి, ప్రధాని గారిని కూడా స్వయంగా కలసి వివరించడం జరుగుతుందని బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

## దస్తావేజు లేఖరుల రెండో రోజు పెన్ డౌన్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 20)
రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దస్తావేజు లేఖరుల సంఘం రెండవ రోజు పెన్ డౌన్ కార్యక్రమం శనివారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ కార్యదర్శి పిన్నిక శివ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన ఆధార్ ఓటిపి వలన దస్తావేజు తయారీ జటిలమవుతుందన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రాంతాల వారు ఆస్తులు కొనాలన్న, అమ్మాలన్న ఆధార్ ఓటిపి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్డు ప్రైమ్ 2.0 సాఫ్ట్ వేర్ లోని లోపాల వలన దస్తావేజు తయారీలో జాప్యం జరుగుతుందని తద్వారా ప్రజలు, దస్తావేజు లేఖరులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఓటిపి విధానాన్ని పూర్తిగా రద్దుచేసి గాని లేదా ఇతర పద్ధతుల వల్ల గాని సవరించి ప్రజలకు దస్తావేజు లేఖర్లకు ఇబ్బందులు లేకుండా చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కొన్ని సంవత్సరాల క్రితం జిపి ఇచ్చిన ప్రిన్సిపల్ కు ఓటిపి వెళ్లడం వలన కక్షి దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. డాక్యుమెంట్ త్వరగా వద్దు ఆస్తి భద్రతే ముద్దు అనే నినాదంతో దస్తావేజు లేఖర్లు పెన్డౌన్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని పెన్ డౌన్ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మార్కాపురం సబ్ జైల్‌ను తనిఖీ చేసిన జిల్లా జడ్జి భారతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 20)
మార్కాపురం సబ్ జైలును శనివారం జిల్లా జడ్జి భారతి జిల్లా జైళ్ళ పర్యవేక్షన అధికారి షరీఫ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కోర్టు ఆవరణలో నిర్మాణంలో ఉన్న కోర్టు భవనాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కోర్టు జడ్జి శుభవాని, సబ్ కోర్టు జడ్జి దేవేందర్‌రెడ్డి, సివిల్ కోర్టు జడ్జి కిషోర్, కోర్టు సిబ్బంది, జైలు శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 20)
మార్కాపురం పట్టణంలోని ఓ లాడ్జిలో శనివారం పేకాట ఆడుతున్న ఐదు మందిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 20,050 నగదును స్వాధీనం చేసుకున్నామని సీఐ సుబ్బారావు వెల్లడించారు. పేకాట ఆడుతున్న వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదు చేశామన్నారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని ఎక్కడన్నా పేకాట ఆడుతుంటే 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చని సీఐ తెలిపారు.

## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 20)
బాపట్ల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. ఉమామహేశ్వరరావు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ని శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం, ఇరువురు జిల్లాలోని పరిస్థితుల గురించి చర్చించుకున్నారు.



# పొగాకు రైతులంతా ప్రత్యామ్నాయ పంటల సాగు పై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 20)
పొగాకు రైతులంతా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. పర్చూరు మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని గోదామును జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. నిల్వ చేసిన పొగాకు బేళ్లను ఆయన పరిశీలించారు. పొగాకు సాగుపై రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బ్లాక్ బర్లీ పొగాకును రానున్న సంవత్సరంలో సాగు చేయవద్దని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయరాదని నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో రైతులంతా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. ఇప్పటివరకు రూ. 92 కోట్లు విలువ చేసే 12,500 టన్నులు బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన పొగాకును 53 గోదాములలో నిల్వ చేశామన్నారు. ప్రస్తుతం నాలుగు గోదాముల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్ లో నిక్షిప్తం చేసిన వివరాల మేరకు 900 టన్నుల పొగాకును కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అనధికారికంగా సుమారు 30 వేల టన్నులు పొగాకు రైతులు వద్దనే ఉంటుందని ప్రాథమిక అంచనాలు వేశామన్నారు. రైతులను సంక్షోభం నుంచి బయటకు తీసుకురావాలంటే ప్రభుత్వ ప్రణాళిక మేరకు పంటల సాగు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బ్లాక్ బర్లీ తో ఎదురైనా సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇదే రకం పొగాకును సాగు చేయాలని, ఏవైనా కంపెనీలు రైతులను ఒత్తిడి చేస్తున్నాయా అంటూ ఆరా తీశారు. కంపెనీల మాటలు విని రైతులు మోసపోవద్దన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన పొగాకు బేళ్ల



నిల్వలపై ఆరా తీశారు. జిల్లాలో గోదాములు చాలక పోతే ఇతర ప్రాంతాలకు వాటిని తరలించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. సి ఆర్ పి సాకుగా చూపి పొగాకుబేళ్లను వెనక్కి పంపుతున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి రమేష్ బాబు, ఆర్డీవో పి. గ్లోరియా, ఉప కలెక్టర్ ఎస్ లవన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసే భరోసా -పోలీసే రక్షణ అనే నినాదంతో

# ముందుకు వెళ్ళుతున్న ప్రకాశం జిల్లా పోలీసులు

### శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)
శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై, ట్రాఫిక్ నియంత్రణ వంటి లక్ష్యాలతో ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, కూడళ్ళు, లాడ్జిలు మరియు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో శనివారం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం తోపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసి, వారిలో భద్రతా భావాన్ని, భరోసాను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దీంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మోటార్ వాహన చట్టం ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనదారులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేశారు. అంతేగాక గంజాయి అక్రమ రవాణాను పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రోడ్డు మీద అనుమానాస్పదంగా తిరుగుతున్న కొత్త వ్యక్తుల వివరాలను సేకరించడం తోపాటు ప్రింట్ తీసుకుంటామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు లేదా డయల్ 100, 112 కు సమాచారం ఇవ్వాలి. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీసులు చేస్తున్న ఈ ప్రయత్నాలకు ప్రజలందరూ సహకరించాలని కోరుతున్నాను.

# పర్చూరులో స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 20)
స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం పర్చూరు మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్క నాటాటి అనంతరం జూనియర్ కళాశాల నుండి జడ్పీ హై స్కూల్ వరకు నిర్వహించిన ర్యాలీను కలెక్టర్, ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాఠశాలలు, కళాశాలల బాల, బాలికలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ రాజు, డిపిఓ ప్రభాకర్, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, బాపట్ల, చీరాల ఆర్డీఓలు పి గ్లోరియా, చంద్రశేఖర్‌నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డియల్‌డిఓ విజయలక్ష్మి, మండల తహశీల్దార్, యంపిడిఓ, కళాశాల, పాఠశాలల బాల, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.









On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com.

# ప్రభుత్వం భూసేకరణ చేసిన చోట్ల పరిశ్రమలైనా పెట్టాలి



### లేదా సాగుకు యోగ్యంగా మార్చి సాగుదారులకు పంచాలి
### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్
### పేదలకు భూ పంపిణీ కోరుతూ 24న విజయవాడలో

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**
పరిశ్రమల పేరుతో, కారిడార్లు, పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రాల పేరుతో ప్రభుత్వం భూమి సేకరించిన ప్రాంతాల్లో గత దశాబ్ద కాలంగా జిల్లాలో పరిశ్రమలు ఏవి ఏర్పాటు చేయలేదని, అటువంటి ప్రాంతాల్లో పరిశ్రమలైనా ఏర్పాటు చేయాలి, లేదా ఆ భూములను సాగుకు యోగ్యంగా మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎల్బీజీ భవన్ లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఏర్పడి 55 ఏళ్లు అవుతున్నదని, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య వైద్య కేంద్రాలు, రహదారులు, రవాణా సౌకర్యాలు కల్పించుట ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా తగిన విధంగా అటువంటి అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంలో దొనకొండ రాజధానిగా ఏర్పడుతుందని, తద్వారా వెనకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధి చెందుతుందని, ప్రజలు ఆశించారని అన్నారు. కానీ రాజధాని కాకపోయినా ప్రత్యేక కారిడారును ఏర్పాటు చేసి వెనకబడిన ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని నాటి ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయని అన్నారు. గత ప్రభుత్వం దీని ఊసే పట్టించుకోలేదని విమర్శించారు. దొనకొండ ప్రాంతంలో 24 వేల ఎకరాలు సేకరించి పరిశ్రమలు పెడతామని 2016లో ప్రభుత్వం ప్రకటించిందని, అనేక దేశాల నుండి పారిశ్రామికవేత్తలు వచ్చి ఆ ప్రాంతాన్ని చూసి పోవడం తప్ప ఇంతవరకు ఒక్క పరిశ్రమ ఏర్పడలేదని అన్నారు. 2,396 ఎకరాల భూమిని ప్రభుత్వం ఏపీఐఐసీకి కేటాయించి డెవలప్ చేసి పరిశ్రమలకు అప్పజెప్పాలని ప్లాట్లు రూపొందించిందని తెలిపారు. అయినా ఇంతకు ఎటువంటి పరిశ్రమ లేదని అన్నారు. అలాగే పామూరు, పిసి పల్లి మండలాల పరిధిలో నిమ్జ్ పేరుతో 14 వేల ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రస్తుతం 1800 ఎకరాలు సేకరించి ఏపీఐఐసీకి కేటాయించారని తెలిపారు. అక్కడ కూడా ఎటువంటి పరిశ్రమ ఇంతవరకు నిర్మాణం జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు దివాకరపల్లి, కలుజువ్వలపాడు, కురిచేడు తదితర ప్రాంతాల్లో భూ సేకరణకు సిద్ధమవుతున్నదని ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు, ప్రజల అభివృద్ధి కోసం భూమి సేకరించటం మంచిదేనని, కేవలం భూములు సేకరించి పడావుగా పెట్టటం అభివృద్ధికి ఆటంకమని ఆయన అన్నారు. అందువలన సేకరించిన భూమిలో పరిశ్రమలైనా పెట్టాలి, లేదా సాగుకి యోగ్యంగా మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఈనెల 24వ తేదీన విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఆ ధర్నాకు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ముందుగా ఇటీవల కాలంలో మరణించిన అమరవీరులకు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కేజీ మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, గుమ్మా బాలనాగయ్య, ఉబ్బ వెంకటేశ్వర్లు, వేసపోగు మోజెస్, కొమ్మాలపాటి మాల్యాద్రి, మల్లెల సంపూర్ణ, కంకణాల వెంకటేశ్వర్లు, జాలా అంజయ్య, తన్నీరు సుజాత, పిల్లి కృష్ణ, అన్నవరపు శేషారావు, పి. శ్రీను, ఈదర సుబ్బారావు, కే. వెంకటమ్మ, వై. వీరనారాయణ పాల్గొన్నారు.

## శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**
"స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ఒంగోలు శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల లో వికసిత్ భారత్ 2047 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పిలుపు మేరకు ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ఒంగోలు లో హర్షిణి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్ డీన్ డి అంజనేయులు, సామాజిక శిక్షణ, ఉపాధి కార్యక్రమం ప్రతినిధి పి శ్రీమన్నారాయణ, జిల్లా విద్యాధికారి ఏ కిరణ్ కుమార్, వేదిక పై ఉన్న అతిథులు విద్యార్థులకు వికసిత్ భారత్ 2047 సాధనలో యువత పాత్రపై విలువైన సందేశాలను అందించారు. ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తుచేస్తూ, విద్యార్థులు పెద్దఎత్తున వృక్షారోపణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం ఆయనతో పాటు ఇతర అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమం భాగంగా స్టెప్ డీవైబ్ల్యూవో ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఇంగ్లీష్, తెలుగు వ్యాసరచన, వాదన పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కాలేజీ ఉపాధ్యాయులు వాసు (ఆర్ట్స్ లెక్చరర్), సాయి రాజేష్, సురేష్, తదితర బోధనా, బోధనేతర సిబ్బంది విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులను అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమం "స్వచ్ఛ ఆంధ్ర, వికసిత్ భారత్ 2047" లక్ష్య సాధనకు అందరూ కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేస్తూ విజయవంతంగా ముగిసింది.

## గంజాయి రవాణా పై పోలీసులు ఉక్కుపాదం

### రాక్సీ జాగిలం కీలక పాత్ర
### రాక్సీ జాగిలం సహాయంతో రూ.1.50 కిలోల గంజాయి స్వాధీనం
### హౌరా బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేతలో రాక్సీ విజయం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**
గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగల్ టీం, సిబ్బంది, మాదకద్రవ్యాలను గుర్తించే ప్రత్యేక శిక్షణ పొందిన స్లీపర్ డాగ్ రాక్సీ తో కలిసి



పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రాక్సీ అనే బెల్జియం మాలినోయిస్ జాతి డాగ్ జాగిలం కీలక పాత్ర పోషించింది. హౌరా నుండి బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో ప్రకాశం జిల్లా పోలీస్‌లు తనిఖీలు చేపట్టి అబ్దుల్ హుదుద్ పశ్చిమ బెంగాల్ అనే వ్యక్తి వద్ద నుండి 40 గ్రాముల గల చిన్న ప్యాకెట్లు 38 సుమారు మొత్తం 1.5 కిలోలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్‌ఐలు శ్రీకాంత్, శివ రామయ్య, మధుసూదనరావు, ఈగిల్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం

### ఎమ్మెల్యే సాంబశివరావు
### పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 20)**
పారిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమని ఎమ్మెల్యే సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం పర్చూరు మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాల నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించి స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా విలువైనవని ప్రజలు వారికి సహకరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల ను సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.మీరు పని చేసే సమయం లో ప్రభుత్వ ము అందజేసిన షర్ట్,హెల్మెట్ తప్పని సరిగా వాడుకోవాలని చూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశల మేరకు పారిశుద్ధ్య కార్మికుల ను ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద పెద్ద స్టార్లు సినిమా నటులు, క్రికెట్ స్టార్స్ వాళ్ళతో జరిగే ఒక సరదాగా మాట్లాడే దాని కార్యక్రమం కాఫీ విత్ కారణమని హిందీలో బాంబేలో ఢిల్లీలో చేస్తారని, అలాంటిది మన ఊర్లో చేసుకోవడం ఫస్ట్ అఫ్ అల్ వినూత్న ఆలోచన ఎమ్మెల్యే, మన పంచాయతీ అధికారులదని, చాలా సంతోషంగా ఉందని, మీకు తోడుగా మేము ఉన్నామని తెలియజేసేదే ఈ సన్మాన కార్యక్రమని, మీరు చేస్తున్న వృత్తి చాలా పవిత్రమైనవి అందరూ సమాజంలో అందరు కూడా ఒక్కొక్క భాగస్వామ్యంలో పనిలో ఉన్నారు. డాక్టర్ గా పనిచేస్తాడు, ఇంజనీర్ ఒక పని చేస్తాడు, మీరు కూడా పని చేస్తున్నారు. పరిశుభ్రత ఒకటి బాగుంటే ఎలాంటి ఇబ్బందులు కూడా రావు ఆరోగ్యపరమైనది ఎన్నో రకాల జబ్బులు అసలు రాకుండా మనం చూడవచ్చు దాంతో పాటు మీ ఆరోగ్యం కూడా మాకు చాలా ముఖ్యమని తెలిపారు. మీకు గ్లౌస్ కూడా ఇవ్వాల్సివుందన్నారు. మీకు కూడా ఒక హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తాం రాబోయే రెండు వారంలో ఏర్పాటు చేయాలని పంచాయతీ మరియు మున్సిపాలిటీలో ఉన్న అన్ని సపాయికర్మచారిలోని వాళ్లకే ఆరోగ్య శిబిరాలను కూడా పెట్టాలన్నారు. మీరు కూడా ఆరోగ్యంగా ఉండండి మీకు కావాల్సిన మందులు ఉచితంగా ఇస్తాం, అలాగే మహిళలు మీ పిల్లలకు కూడా ప్రత్యేకమైన స్పెషలిస్ట్ని పెట్టి హెల్త్ క్యాం పెడతామని,దాన్ని ఉపయోగించు కోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్మికులకు వివిధ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, ఆర్డీఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## పట్టు పడితే శిక్షలు తప్పవు
## లాడ్జిలను, వెహికల్స్ తనిఖీ చేసిన మార్కాపురం సి.ఐ సుబ్బారావు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 20)**
బహిరంగ ప్రదేశాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని మార్కాపురం సిఐ సుబ్బారావు, ఎస్ఐ సైదుబాబు లు హెచ్చరించారు. వీరద్దరూ శనివారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు సంయుక్తంగా పలు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలలోని రికార్డులు పరిశీలించి వ్యభిచారం, అసాంఘిక కార్యక్రమాలకు వంటి వాటిని నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లాడ్జిల నిర్వహకులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించిన, మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేసి కఠినంగ వ్యవహరిస్తామని హెచ్చరించారు. పట్టణంలో ఎటువంటి అసాంఘిక కార్యాకలపాలు కొనసాగుతున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని తెలిపారు. నూతన ఎస్పి ఆదేశాల మేరకు ఇక పై రెండు రోజులకొకసారి లాడ్జిలు ఆకస్మిక తనిఖీలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## లాడ్జిలను తనిఖీ చేసిన సిఐ
## వ్యభిచారం, బహిరంగ ప్రదేశాలలో మద్యపానం

### కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు
### లాడ్జి నిర్వహకులకు ఘాటుగా హెచ్చరికలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 20)**
పొదిలిలోని పలు లాడ్జిలను సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ వేమన శనివారం సంయుక్తంగా ఆకస్మిక తనిఖిలు నిర్వహించారు. లాడ్జిలలోని రికార్డులు పరిశీలించి వ్యభిచారం, అసాంఘిక కార్యక్రమాలకు వంటి వాటిని నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లాడ్జిల నిర్వహకులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించిన, మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేసి కఠినంగ వ్యవహరిస్తామని హెచ్చరించారు. పట్టణంలో ఎటువంటి అసాంఘిక కార్యాకలపాలు కొనసాగుతున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని తెలిపారు. నూతన ఎస్పి ఆదేశాల మేరకు ఇక పై రెండు రోజులకొకసారి లాడ్జిలు ఆకస్మిక తనిఖీలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# అంగన్వాడీల హక్కుల సాధనకు మరో జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలి




## ఉద్యోగ, కార్మిక, కర్షక ఐక్య సంఘటన సాధించాలి
## ఐక్య ఉద్యమాల ద్వారా నే హక్కుల సాధన
## అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలో జాతీయ కార్యదర్శి ఏ ఆర్ సింధు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 20)**

ఐసీడిఎస్ దేశవ్యాప్త రక్షణకై మరో జాతీయ స్థాయి ఐక్య పోరాటం చేపట్టాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు పిలుపునిచ్చారు. రెండు రోజులు పాటు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ 11వ రాష్ట్రమహాసభల సందర్భంగా శనివారం నాడు ఒంగోలు లోని కాపు కళ్యాణ మండపంలో ప్రారంభ సభకు ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు జి బేబీ రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడేళ్ళ కాలంలో అంగన్వాడీలు చేపట్టిన ఉద్యమం ఎన్నో ఫలితాలు సాధించి భవిష్యత్తు ఉద్యమానికి బాటలు వేసిందని, ఎస్మా వంటి నిర్బంధాలను ఎదురొడ్డి 42 రోజులు పాటు మెలిటెంట్ ఉద్యమం చేపట్టిన సంఘ పోరాట స్ఫూర్తి అభినందనీయమన్నారు. పోరాట ఫలితాంగా అనేక జిఒలు సాధించిన ఆంధ్రప్రదేశ్ కమిటీకి అభినందనలు తెలిపారు. జులై 9 న గుజరాత్ లో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన ఫలితంగా అంగన్వాడీలు రూ 26వేలు, హెల్పర్లు రూ 20 వేలు వేతనాలుసాధించడం, కోర్టు ద్వారా గ్రాడ్యుటీ పొందడం పోరాట ఫలితమే నన్నారు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్టాల్లో అంగన్వాడీలకు శ్రమకు తగిన వేతనం లభించడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్ధిక విధానాల కారణంగా అంగన్వాడీలు నిర్లక్ష్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం అమలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సదుపాయం వంటి అనేక సమస్యలు అంగన్వాడీలు ఎదుర్కొంటున్నట్లు ఏకరువు పెట్టారు. మోడీ అధికారం చేపట్టిన తరువాత 2014 నుంచి అంగన్వాడీలకు వేతనం పెంచలేదన్నారు. ఐసీడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు అటు కేంద్రం ఇటు రాష్ట్రాలు అనేక సంస్కరణలు చేపట్టి అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలను వేధింపులకు గురించేస్తున్నట్లు దునుమాడారు. పౌష్టికాహారం అందించేవిషయంలో విధించిన ఎఫ్ఆర్ఎస్ వంటి నిబంధనలు సిబ్బందితో పాటు లబ్ధిదారులకు ఇక్కట్లు పెంచేదిగా పరిణమించడం, ఈ కారణంగా లబ్ధిదారుల సంఖ్య పడిపోవడం, కొన్ని సందర్భాల్లో అంగన్వాడీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్న సంఘటనలు వరకు దారి తీసిన వైనాన్ని ఈ సందర్భంగా ఉటంకించారు. ఉత్తరప్రదేశ్ లో ఒక గర్భిణీ స్త్రీ భర్త అంగన్వాడీ కార్యకర్త పై దాడి చేసి గాయపరచిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. లబ్ధిదారులు ఆధార్, బ్యాంకు అకౌంట్ తో లింక్ చేసినపుడు ప్రభుత్వం ప్రత్యేకించి ఎఫ్ఆర్ఎస్ నిబంధనలు, ఒటిపి నిబంధనలు తీవ్ర ఆటంకంగా మారినట్లు మండిపడ్డారు. ఇదిలా ఉండగా కోవిడ్ వంటి విపత్కర పరిస్థితిలోనూ అంగన్వాడీలు నూరు శాతం పౌష్టికిహారం పంపిణీ చేయగా కేంద్రం లబ్ధిదారుల సంఖ్య తగ్గించే కుట్ర లో భాగంగా ఎఫ్ఆర్ఎస్ వంటి నిబంధనలు తెచ్చిందని దుయ్యబట్టారు. ఇదిలా ఉండగా సెంటర్లలో తగిన హాజరు లేదని షో కాజ్ నోటీసులు ఇవ్వడం వంటి వేధింపులకు గురి చేస్తున్నట్లు అరిపించారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అమలుతో ప్రీ ప్రైమరీ పాఠశాలలు విలీన ప్రక్రియతో అంగన్వాడీ కేంద్రాలకు బాలలు దూరం అవడం, ప్రైవేట్ పాఠశాలలబాట పట్టడం వంటి పరిణామాలు పరిగణలోకి తుసుకోకుండా అంగన్వాడీలను టార్గెట్ చేస్తున్న ప్రభుత్వ నిరంకుశ చర్యలను ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మరో వైపు ఏటా కేంద్రం కేటాయించే బడ్జెట్ లో కోత, పౌష్టికాహారం లో కోత విధిస్తూ ఐసీడిఎస్ పట్ల వివక్షత చూపుతుందని ఆరోపించారు. కేవలం ఎనిమిది రూపాయలకు ఎటువంటి పౌష్టికాహారంఅందించగలమో మోడీ ప్రజలకు చెప్పాలని నిలదీశారు. ఇదిలా ఉండగా మోడీ జన్మదిన ప్రచారం పేరుతో ఒక్క రూపాయి బడ్జెట్ కేటాయించకుండా 15 రోజులు పాటు పోషణ్ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించడం పట్ల తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. పౌష్టికాహారం అందించే ప్రక్రియను పక్కన బెట్టి మోడీ ప్రచారం కోసం ఫొటోస్ అప్ లోడ్ చేసే అంశాలకు ప్రాధాన్యతనీయడం తీవ్ర అక్షేపనియమన్నారు. మోడీ అనుసరిస్తున్న విధానాలు కేవలం అంగన్వాడీలకే పరిమితం కాలేదన్నారు. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికులను, మార్కెటింగ్ చట్టాలు పేరుతో రైతులు, బి ఎస్ ఎస్ పేరుతో ఆటో వర్కర్స్, ఔట్ సోర్స్ పేరుతో ప్రభుత్వరంగ ఉద్యోగులను వత్తిడికి గురించేస్తుందన్నారు. మరో వైపు కులం మతం పేరుతో జాతీయత కు భంగం వాటిల్లే చర్యలు చేపడుతున్న మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగానంపేందుకు అంగన్వాడీలు కేంద్రబిందువు కావాలన్నారు. దీనికి అంగన్వాడలు క్షేత్ర స్థాయిలో కార్మిక, కర్షక, ఉద్యోగ, ఐక్య సంఘటన నిర్మించాలని, దానికి అంగన్వాడీలు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 7,8 తేదీల్లో జరిగే 50 ఏళ్ల అంగన్వాడీ స్వర్ణోత్సవాలు, 30 ఏళ్ల మిడ్ డే మీల్స్ కార్యకర్తలసంఘం, 20ఏళ్ల ఆశ వర్కర్స్ సంఘ మహా సభలకు అంగన్వాడీలు నాయకత్వం వహించి ఉద్యమానికి బాటలు వేయాలని కోరారు. కాగా విశాఖపట్నం లో జరగనున్న సీఐటీయూ రాష్ట్ర మహాసభలకు నాయకత్వం వహించి జయప్రదం గావించాలని కోరారు. ఈ రాష్ట్ర మహాసభలు భవిష్యత్తు ఉద్యమానికి బాటలు వేసేదిశగా రూపొం దించుకోవాలని కోరారు.మాజీ శాసన మండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఉద్యమానికయినా స్ఫూర్తి నిచ్చేది అంగన్వాడీ ఉద్యమమే నన్నారు. అంగన్వాడీల ఉద్యమం ఎన్నో ఉద్యమాలకు స్ఫూర్తి ని అందించిన అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మానవభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఐసీడిఎస్ వ్యవస్థను నిర్మూలన చేసేందుకు మోడీ కుట్ర పన్నుతున్నట్లు దుయ్య బట్టారు. మానవభివృద్ధి లో 134 స్థానం లో దేశాన్ని ఆర్ధిక అభివృద్ధిలో 4వ స్థానం లో ఉన్నట్లు వక్రీకరించి ఈ పథకం అవసరం లేదనిచేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఇదిలా ఉండగా మరొక వైపు ఆర్ధిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ అంగన్వాడీ కేంద్రాలను ప్రైవేట్ రంగానికి అప్పగించే ప్రయత్నం చేయడం అక్షేపణియమన్నారు. రాజ్యాంగం సూచనలు ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో శిశు మరణాలు తగ్గించేందుకు, గర్భిణీలకు పోషకాహారం అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 42 రోజులు నిర్బంధాన్ని ఎదిరించి ఉద్యమం చేపట్టిన అంగన్వాడీలు వేతనం పెంపుదల, చట్ట ప్రకారం రూ.5 లక్షలు గ్రాడ్యుటీ, పెన్షన్ వంటి హక్కులు సాధించడం కోసం మరో ఉద్యమం చేపట్టాలని కోరారు. దీనికి గ్రామీణ స్థాయినుంచి అన్ని వర్గాల ఐక్య సంఘటన ద్వారా సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు డాక్టర్ ఎం ఉదయని, తదితరులు మాట్లాడారు. తొలుత మహాసభలప్రారంభ సూచనగా సంఘ పతా కాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు జి బేబీ రాణి ఎగుర వేశారు. మహాసభలో ఇటీవల మృతిచెందిన ఉద్యమ నేతల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నరసింగ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు కె ఉమామహేశ్వరరావు, కె ధనలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం రమేష్, కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జి వి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, అంగన్వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై సత్యవతి, ఈదర అన్నపూర్ణ, కె వి సుబ్బమ్మ, సీఐటీయూ అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా రాజోలుపాడు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 20)**

మండలంలోని రాజోలుపాడు గ్రామంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత శనివారం సందర్శించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యువజన క్రింద ఎంపిక కాబడిన రాజోలపాడు గ్రామం ఎస్సీ కాలనీలో సందర్శించి మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా ,మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీల ప్రజలు ఉండాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టారని తెలిపారు. టెన్ డొమెన్స్ కి సంబంధించి కాంపోడెన్స్‌లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం సంపూర్ణ పోషణ, హౌసింగ్ ఎలక్ట్రిసిటీ, అంతర్గత రోడ్లు సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్ ఫైనాన్స్ ఇంక్లూషన్, డిజిటలైజేషన్ ,లైవ్లీహుడ్ సిల్క్ డెవలప్మెంట్ సంబంధించి పలు విషయాలు గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ మార్తాటి వెంకటేశ్వర్ రెడ్డి గ్రామంలోని ప్రజల పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోండి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 20)**

మండలంలోని స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్ డి ఏ పిడి టి నారాయణ శనివారం వెలుగు కార్యాలయంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఎదుగుదలకు నిధి రుణాలు ఉపయోగపడతాయని, గతంలో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని తెలిపారు. అరవత కలిగిన మహిళలు స్త్రీ నిధి ఉన్నత పథకం కింద తక్కువ వడ్డీతో రుణాల పొందవచ్చని తెలిపారు. అనంతరం వివోఏఎస్ , సిబ్బందిలతో అజీవిక రిజిస్ట్రేషన్ ఉన్నతి రుణాలు స్టార్టప్ రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసులు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరేడు భూసేకరణ పై అవగాహన లేని మంత్రి సత్య ప్రసాద్
## రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 20)**

మంత్రి సత్య ప్రసాద్ అసెంబ్లీ సమావేశాలలో అవగాహన లేకుండా ఎవరో రాసి ఇచ్చినటువంటి స్క్రిప్ట్ చదివినట్లు అర్థం అవుతుందని రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 25వ తేదీని ఇచ్చిన 43వ జీవోలో సుమారు ఎనిమిది వేల నాలుగు వందల ఎకరాలను భూ సేకరణ చేస్తున్నట్టుగా జీవో విడుదల చేశారు. నోటిఫికేషన్‌లో మాత్రం నాలుగువేల ఎనిమిది వందల ఎకరాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. మిగతా భూముల జోలికి వెళ్ళమని ఒక ప్రక్క కలెక్టర్ ప్రకటిస్తుంటే మరోపక్క అసెంబ్లీలో మంత్రి ఎనిమిది వేల రెండు వందల ఎకరాల పైచిలుక భూసేకరణ చేస్తామని ప్రకటించటం విచిత్రంగా ఉన్నదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడిన మంత్రి ఒక్కసారి మా గ్రామానికి రాగలరని ప్రశ్నించారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే వేల ఎకరాలను భూ సేకరణ చేస్తూ రైతులతో మాట్లాడటానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెనుకడుగు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. త్వరలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా శ్రీనివాసులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు . పరిశ్రమలు కావాలి అభివృద్ధి జరగాలి అని చంద్రబాబునాయుడు చెప్తూ రైతులతో మాట్లాడకుండా ఉండటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతులను చిన్న సూప్ చూస్తే రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులు గ్రామాలలో చెత్త సేకరణ బాగా చేయాలి
## ఎంపీడీవో పావులూరు ఉమాదేవి



**(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, సెప్టంబర్ 20)**

గాంధీజీ కలలు కన్న పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని స్వచ్ఛ ఆంధ్రమండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి అన్నారు. మండలంలోని త్రిపురాపురం, ములకలూరు, లింగమ్మపల్లె,నాగిరెడ్డి పల్లె,చింతలచెరువు తదితర గ్రామాలలో ఈరోజు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం పై అవగాహన, విద్యార్థులచే ర్యాలీలు, చెట్లు నాటడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్రా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులయ్యి విజయవంతం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్మికులు గ్రామాలలో చెత్త సేకరణ బాగా చేయాలని తెలియజేశారు. ములకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం పై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. చెత్త దెబ్బలు ఉన్న ప్రదేశాల్లో చెత్త దెబ్బలను తొలగించి ఆహ్లాదకరమైన చెట్లను నాటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు రవీంద్రబాబు, వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు పానకాలరావు, వీరస్వామి, తదితర ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజోలుపాడులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 20)**

మండలంలోని రాజోలపాడు గ్రామంలో శనివారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగసమయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులని, ప్రభుత్వ కార్యాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ఫర్నిచర్ ను క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని ప్రజలు రాకపోకల సాగించే ప్రాంతంలో అడ్డంకుల్లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం సిబ్బంది అధికారులు, రైతులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శిలు కే గీత, రవణమ్మ, యు గీత, సర్పంచ్ మార్తాటి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామంలో రైతుల పాల్గొన్నారు.

# వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, భద్రతపై ప్రత్యేక శిక్షణ

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 20)**

జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు, వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, భద్రతపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం, డి.ఆర్.సి సమావేశ మందిరంలో వయో వృద్ధుల సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల (ఎన్జీవోలు) ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పాల్గొని "వృద్ధాశ్రమాలు, వృద్ధుల సంక్షేమానికి సేవలందిస్తున్న ఎన్జీవోలు మరింత సమర్థవంతంగా సేవలందించాలన్న ఉద్దేశంతో మాస్టర్ ట్రైనర్లకు ఈ శిక్షణ నిర్వహించబడుతోంది. వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, గౌరవం, సముచిత సేవలపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని హెరిటేజ్ ఫౌండేషన్-ప్రాంతీయ వనరుల, శిక్షణా కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో ట్రైనర్ రవి నిర్వహించారు. వృద్ధుల సంరక్షణకు సంబంధించి అనుసరించాల్సిన ఉత్తమ విధానాలు, ఆరోగ్యపరమైన నిపుణుల సూచనలు, ప్రథమ చికిత్స విషయాల్లో వినూత్న పరిజ్ఞానాన్ని అందించారు. జిల్లాలోని వివిధ వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని, తమ సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అనంతరంఈ శిక్షణలో పాల్గొన్న ట్రైనర్లకు పార్సిపేషన్ సర్టిఫికేట్ బహూకరించారు.



